క్లుప్తంగా

ఉషాదయాకర్‌రావు వాహనం తనిఖీ



రాయపర్తి: మండలంలోని కిష్టాపురం క్రాస్‌లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు వాహనాన్ని ఆదివారం ఎన్నికల అధికారులు, పోలీసులు తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్ వైపు నుంచి తొర్రూరు వైపు వెళ్తున్న ఆమె వాహనాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు డిప్యూటీ తహసీల్దార్ సూర్యానాయక్, పోలీసులు పాల్గొన్నారు.

సంఘటితంగా పోరాడితేనే హక్కుల సాధన



సంగెం: విశ్వబ్రాహ్మణులంతా సంఘటితంగా పోరాడితేనే హక్కులు సాధించుకుంటామని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు బండ్లోజు నరసింహాచారి ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి సతీష్‌కుమార్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఉప్పల్ భగత్‌లో జరిగే విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ భారీ బహిరంగ సభకు మండలం నుంచి భారీగా విశ్వబ్రాహ్మణులు తరలివెళ్లారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కలకొండ దేవేంద్రచారి, సహాయ కార్యదర్శి చిట్టిమల్ల సదాశివుడు, కార్యవర్గ సభ్యులు కాగితాల సాంబయ్య, తుమ్మలపల్లి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

అనారోగ్యంతో చిన్నారి మృతి



సనూన్య (ఫైల్)

రాయపర్తి: మండలకేంద్రానికి చెందిన పాలకుర్తి వెంకటేష్, మయూరి దంపతుల కుమార్తె సనూన్య(14) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్నారి సనూన్య మృతదేహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో బిల్లా సుధీర్‌రెడ్డి, కాంచనపల్లి వనజారాణి, నర్మద తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్‌లో గుర్తుతెలియని మృతదేహం

రాయపర్తి: మండలంలోని మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లోకి గుర్తు తెలియని మృతదేహం కొట్టుకొచ్చినట్లు స్థానికులు తెలిపారు. ఎస్సారెస్పీ కాల్వ గుండా రిజర్వాయర్‌లోకి రాగా గుర్తించినట్లు తెలిపారు. అలలపై తేలియాడుతూ కన్పిస్తున్నట్లు తెలిపారు.

అండగా ఉన్నవారికే మద్దతు

రాయపర్తి: తమకు అండగా నిలిచిన వారికే ఎన్నికల్లో మా మద్దతు ఉంటుందని మండలంలోని పన్యానాయక్‌తండా గ్రామస్తులు తెలిపారు. ఆదివారం మండలంలోని పన్యానాయక్ తండాకు చెందిన గ్రామస్తులు హైదరాబాద్ నారపల్లిలోని భాగ్యనగర్ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించునట్లు తెలిపారు. నెహ్రూనాయక్, రాజారాంనాయక్, రణదీర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి



ఎల్కతుర్తి: కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదన్నరేళ్లు సీఎంగా కొనసాగిన కేసీ ఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలకు వ్యతిరేకంగా గత కొన్నేళ్లుగా పోరాటం కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈసారి తాము కాంగ్రెస్‌కు మద్దుతు ఇస్తున్నట్లు ప్రకటించారు. అనేక మంది ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో ఒక ప్రజాస్వామిక పాలన తీసుకొచ్చేందుకు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. తాము ఒక ఎజెండా ప్రతిపాదించడంతో దానికి కాంగ్రెస్ సానుకూలంగా స్పందించిందన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం పనిచేయడానికి కాంగ్రెస్ సానుకూలంగా స్పందించడంతో ఆ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ పాపిరెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ వీరన్ననాయక్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రంగయ్య, కవ్వ లక్ష్మారెడ్డి, జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, డాక్టర్ ఎదుపురం తిరుపతి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● వేముల సాంబయ్యగౌడ్



నర్సంపేట: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



బోజేర్వులో పథకాలను వివరిస్తున్న నాయకులు

నర్సంపేట: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని 16వ వార్డులో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు నోటిఫికేషన్ వస్తుందని విద్యార్థుల తమ తల్లిదండ్రులకు తెలియజేసి చేతి గుర్తుకు ఓటు వేయించాలని కోరారు.

'దొంతి'ని అధిక మెజార్టీతో గెలిపించాలి

చెన్నారావుపేట: కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్, క్లస్టర్ ఇంచార్జ్‌లు సిద్దన రమేష్, బిల్లా ఇంద్రసేనారెడ్డి, మంచాల సదయ్య, తొగరు చెన్నారెడ్డి, బండి హరీశ్ తోపాటు పలువురు నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ఆరు గ్యారెంటి పథకాలను ప్రజలకు వివరించారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నెక్కొండ: రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం కాంగ్రెస్ నాయకులు నెక్కొండ పట్టణంలోని 7, 8, 9 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు కేవీ. సుబ్బారెడ్డి, కె. సుధాకర్‌రెడ్డి, చల్లా శ్రీపాల్‌రెడ్డి, బండి శివకుమార్, రాచకొండ రఘు, ప్రభాకర్‌రావు, సాయికృష్ణ, ఐలయ్య, ప్రశాంత్‌చ భానుప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన యువకులు

రాయపర్తి: మండలంలోని కొలన్‌పల్లి గ్రామానికి చెందిన కాకతీయ యూనివర్సిటీ జేఏసీ వ్యవస్థాపక విద్యార్థి ఉద్యమ నాయకుడు పనికెర మోహన్‌రాజ్, పనికెర రాజేంద్రప్రసాద్‌లు ఆదివారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు.

చెన్నారావుపేట: మండలంలోని తోపనగడ్డ తండాకు చెందిన బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు మాలోత్ లాల్‌సింగ్, వార్డు సభ్యురాలు మాలోతు అనురాధ తదితరులు ఆదివారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి



పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న నాగరాజు

పర్వతగిరి: కాంగ్రెస్ పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు అన్నారు. ఈ మేరకు మండలంలో ఏనుగల్ గ్రామ మాల కాలనీ బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన 150మంది ఆదివారం జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు ఆధ్వర్యంలో కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కేఆర్ నాగరాజు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఒగ్గుల సమ్మయ్య, వీరస్వామి, మాసాని మాదార్, శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖరయ్య, నాయకులు గిద్దె దయాకర్‌రెడ్డి, దమ్మిశెట్టి రాజు, మాసాని బిక్షపతి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

మండలంలోని దౌలత్‌నగర్, కల్లెడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆరు పథకాలపై ఓటర్లకు వివరించారు. ఇదిలా ఉండగా.. మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార బంజార పాటల సీడీని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ నాయకుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ ఆవిష్కరించారు. పిన్నింటి అనిల్‌రావు, జాటోతు శ్రీనివాస్‌నాయక్, కత్తుల వెంకన్న, ముదురుకోళ్ల రమేష్, గడ్డం జనార్ధన్, బాదావత్ లచ్చునాయక్, హేమ్లనాయక్, శాంతిరతన్‌రావు, గంగాధర్‌రావు, యఖ్యానాయక్ పాల్గొన్నారు.

భారీగా కాంగ్రెస్‌లో చేరికలు



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

సంగెం: మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొట్టం సంపత్, కుంటపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు జున్న రాజమల్లు, చిర్ర సునీల్, చింతలపల్లి సొసైటీ డైరెక్టర్ జున్న కొమురుమల్లు కాంగ్రెస్ పార్టీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నర్సానగర్ గ్రామానికి చెందిన అజ్మీరా రవి, ఓదెల రాజమౌళి, జాటోత్ వెంకన్న, జనార్ధన్, రవీందర్, సంతోష్, జి.వెంకన్న, అనుమాల రాజు, అవునూరి రంజిత్, ఉండీల వేణు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మండల పార్టీ అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ నర్సానగర్ గ్రామ కమిటీ ఎన్నిక

మండలంలోని నర్సానగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు చొల్లేటి మాదవరెడ్డి తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడుగా జాటోత్ కోటి. ఉపాధ్యక్షుడు పెద్దపెల్లి రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఓదెల సురేష్, కోశాధికారి జాటోత్ వీరమోహన్, సభ్యులుగా బెజ్జాల వెంకటేశ్వర్లు, పెద్దపెల్లి రవీందర్, ఓదెల రాజమౌళి, అశోక్, బీమా, రవి, మైబులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు, మండల మహిళ అధ్యక్షురాలు సంధ్య బ్లాక్ అధ్యక్షురాలు అప్పాల కవిత తదితరులు పాల్గొన్నారు.

కొండూరులో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

రాయపర్తి: మండలంలోని కొండూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన 2000–2001బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్మృతులను గుర్తు చేసుకుంటూ సంతోషాన్ని వెలిబుచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నాడు బోధించిన ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, ఉపాధ్యాయులు దేవయ్య, ఎల్లగౌడ్, వీరాచారి, రామయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీలతలను సన్మానించారు.

'కాంగ్రెస్, బీజేపీపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

సంగెం: ప్రజలను రెచ్చగొట్టడం, విద్వేషాలను రేకెత్తించడమే పనిగా పెట్టుకున్న కాంగ్రెస్, బీజేపీల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గవిచర్ల, కాట్రపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ యూత్ కమిటీల సమావేశాలు జరిగినవి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి నిరోధకులుగా ఉన్న ప్రతి పక్షపార్టీలకు బుద్ధి చెప్పి చల్లా ధర్మారెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం, నాయకులు గొనికెల శ్రీనివాస్, రావుల రాజు, వర్కాల రవి, చిర్ర రాజు, చింతిరెడ్డి భరత్‌రెడ్డి, బందెల రమేష్‌బాబు, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకోవాలి



సమావేశంలో పాల్గొన్న అసోసియేషన్ బాధ్యులు

వర్ధన్నపేట: విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేయడం జరుగుతుందని విద్యుత్ ఉద్యోగుల ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మేడి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వర్ధన్నపేట పట్టణంలో అసోసియేషన్ సర్వసభ్య సమావేశానికి డివిజన్ అధ్యక్షుడు వెంకన్న అధ్యక్షత వహించగా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. విద్యుత్ ఉద్యోగులు అత్యవసర సర్వీసుల కారణంగా పని భారంతో వత్తిడికి గురికావాల్సి వస్తుందన్నారు. ఉద్యోగులు ఐక్యతగా సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో బాబురావు, నాగుల సూరిబాబు, పంజా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ఐఓబీ'లో విజిలెన్స్ వారోత్సవాలు

హన్మకొండ: విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండలో ఆదివారం ఉదయం వాకథాన్ నిర్వహించారు. ఐఓబీ ప్రాంతీయ కార్యాలయం వద్ద వాకథాన్ కార్యక్రమాన్ని ఐఓబీ రీజినల్ మేనేజర్ నారాయణప్రసాద్ నాయక్ ప్రారంభించగా, ఐఓబీ పలు బ్రాంచుల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణప్రసాద్ మాట్లాడుతూ అవినీతిపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన ఉంటే అవినీతి రహిత భారతాన్ని నిర్మించుకోవచ్చని అన్నారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సూచనల మేరకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఆధ్వర్యంలో 'అవినీతికి స్వస్తి చెబుదాం.. జాతి సేవకు అంకితం అవుదాం' అనే ఇతివృత్తంతో మూడు నెలలుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.

సమసమాజ స్థాపనకు పోరాడాలి



నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లబెల్లి: దోపిడీ, పీడన, అణచివేతలేని సమసమాజ స్థాపన కోసం ప్రజలంతా విప్లవోద్యమాల్లో భాగస్వాములై దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించుకోవాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి అద్దూరి రాజు పిలుపునిచ్చారు. మండలంలోని మేడపల్లిలో విప్లవోద్యమ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా దుస్సా చేరాలు, రాయల రమేష్, మార్తినేని సంపత్ రావు, తక్కళ్లపెల్లి బాబురావుల సంస్మరణ సభ ఆదివారం జరిగింది. గ్రామంలో ర్యాలీ నిర్వహించిన వారి స్థూపాలవద్ద ఎర్రజెండాలు ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దేశంలో భూస్వామ్య లక్షణాలను, పాలక వర్గ పెట్టుబడిదారుల దోపిడీని విప్లవోద్యమాలతోనే నిర్మూలించవచ్చాన్నారు. అమరవీరుల త్యాగాలను కొనియాడారు. నాయకులు దార లింగన్న, సవహర్‌లాల్, నర్సింహరావు, అలువాల నరేష్, వినయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌లో అధిక ఫీజులను నియంత్రించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్

విద్యారణ్యపురి: హనుమకొండ నగరంలోని పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజులను నియంత్రించి, అలాంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హనుమకొండలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు ఎలాంటి అనుమతులు లేకున్నా నడుస్తున్నాయని ఆరోపించారు. ఈ విషయపై సంబంధిత అధికారులకు విన్నవించినా, ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా స్పందించడం లేదని శ్రీకాంత్ విమర్శించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, నవ్య, సంధ్య, ప్రవళిక, అనూష, శిరీష తదితరులు పాల్గొన్నారు.

గోదాముల్లో ఎక్సైజ్ తనిఖీలు



కాజీపేట అర్బన్: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్రమంగా మద్యం నిల్వలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హనుమకొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రామకృష్ణ తెలిపారు. ఈమేరకు హనుమకొండ ఎక్సైజ్ పరిధిలోని హసన్‌పర్తి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లోని రైస్ మిల్లులు, కోళ్ల పారాల గోదాములను ఆదివారం తనిఖీ చేశారు. అక్రమ మద్యం నిల్వలపై సమాచారాన్ని టోల్‌ఫ్రీ నంబర్ 18004252523, హనుమకొండ ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ 87126 59029 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై రమ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి బీఆర్‌ఎస్ కృషి



ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నర్సంపేట: పట్టణంలో..

నెక్కొండ: ప్రజా సంక్షేమం కోసం మళ్లీ బీఆర్‌ఎస్‌నే గెలిపించాలని పీఏసీఎస్ చైర్మన్ మారం రాము అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించి, మాట్లాడారు. మండలంలో జరిగిన అభివృద్ధితోపాటు బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి కాంక్షించి మళ్లీ పెద్ది ని గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు ఈదునూరి వెంకన్న, దాసరి శ్రీనివాస్, రావుల భాస్కర్‌రెడ్డి, బొడ్డుపల్లి రాము, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

చెన్నారావుపేట: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం మండలంలోని బోడ మాణిక్యం తండాలో మార్కెట్ డైరెక్టర్ బోడ కల్పనా అరుణ్ నాయక్‌లు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించుకోలన్నారు. ఈ కార్యక్రమంలో బోడ లలిత, మంగి, భద్రి, శ్రీలత, రజిత, తదితరులు ఉన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

నర్సంపేట: బీఆర్‌ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తొమ్మిదో వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తిదుశ్యంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు పట్టణంలో ఆదివారం వాణిజ్య వ్యాపార, డాక్టర్స్‌ను కలిసి పెద్ది సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలిపి ఓటు వేయాలని కోరారు. పట్టణంలోని పదో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, 13వ వార్డులో మాజీ ఎంపీపీ రుద్ర ఓంప్రకాశ్, వార్డు అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్‌లు ఇంటింటి ప్రచారం చేపట్టారు.

ఖానాపురం: మండల వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ముమ్మర ప్రచారం చేపట్టారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం ఎంపీపీ ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటనర్సయ్య ప్రచారంలో పాల్గొన్నారు.

'అరూరి'ని గెలిపించుకుందాం..



వర్ధన్నపేటలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

వర్ధన్నపేట: వర్ధన్నపేట ఎమ్మెల్యేగా మూడోసారి ×అరూరి×ని ఎమ్మెల్యేగా గెలిపించుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించుకుంటామని మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి, సీనియర్ నాయకులు సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య అన్నారు. ఆదివారం వర్ధన్నపేట పట్టణంలో 1, 11, 7వ డివిజన్లలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు వర్ధన్నపేట నియోజకవర్గాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదని కేవలం పదేళ్లలో అరూరి రమేష్ ఎమ్మెల్యేగా తన పాలన మార్క్‌ను చూపించారన్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల వారికి ప్రభుత్వ పథకాలు, సాగునీరు, తాగునీరు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. తన తండ్రి అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా ఉచితంగా నిరుద్యోగులకు శిక్షణ, ఉచితంగా భోజన వసతులు ఏర్పాటు చేసి ఎందరినో ఉద్యోగాలు సంపాదించుకునేలా చేశారన్నారు. అదే విధంగా వర్ధన్నపేట గ్రామ పంచాయతీని మునిసిపాలిటీగా అభివృద్ధి చేసి రూ.100కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చి పట్టణంలో అంతర్గత రోడ్లు, డ్రైయినేజీలు, వీధి దీపాలు, సమీకృత మార్కెట్, మున్సిపల్ కార్యాలయ భవనం, 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గ ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. కార్యక్రమాల్లో నాయకులు ఎలికట్టె యాకయ్య, తిరుపతి సురేష్, జాగిళ్ల వీరస్వామి, పెద్దబోయిన దేవంద్ర, హఫీజా, ఆత్మకూరు వెంకటేశ్వర్లు, తోట రవికుమార్, బొంత కాంతం, బొంత సారయ్య, బండారి రమేష్, బొంత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెర్కవేడులో బీఆర్‌ఎస్ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

రాయపర్తి: మండలంలోని పెర్కవేడు గ్రామంలో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు బీఆర్‌ఎస్ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపును కోరుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్నాల తారశ్రీరాజబాబు, ఎంపీటీసీ బండి అనూషరాజబాబు, బొమ్మెర వీరస్వామి, ఆకుల సమ్మయ్య, వెంకటాచారి, కుల్ల వెంకన్న, మంగిశెట్టి రాజు, అమ్జద్‌పాషా, రాజు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

సంగెం: మండలంలోని కృష్ణానగర్ గ్రామ వార్డు సభ్యుడు మేకల చంద్రమౌళి, బూత్ కమిటీ అధ్యక్షుడు నీలం ప్రశాంత్‌లు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో ఆదివారం రాత్రి చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ కొదారి మోహన్, ఉప సర్పంచ్ మేకల ఓదెలు, మాజీ ఉప సర్పంచ్ సుబ్బారెడ్డి గ్రామ అధ్యక్షుడు ముడుసు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డి బీజేపీని విమర్శించడం సరికాదు



జిల్లా కార్యాలయంలో మాట్లాడుతున్న రాంబాబు



సంగెం: బీజేపీలో చేరుతున్న నాయకులు

గీసుకొండ: రాజకీయ జన్మనిచ్చిన బీజేపీని ఏనుగుల రాకేశ్‌రెడ్డి విమర్శించడం.. తల్లిని అవమానించినట్లే అవుతుందని ఇది సరికాదని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారంలోని బీజేపీ జిల్లా కార్యాయంలో పార్టీ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్, పరకాల అసెంబ్లీ కన్వీనర్ ప్రసాద్, రతన్‌కుమార్, గోదాసి అశ్విని, రమేశ్ పాల్గొన్నారు.

బీజేపీలో భారీగా చేరికలు

సంగెం: మండలంలోని ఆశాలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీలు దేశినేని యాదగిరిరావు, సోల శోభసూరయ్య ఆధ్వర్యంలో 250 మంది బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ల నుంచి బీజేపీలో చేరినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి తెలిపారు. ఆదివారం బీజేపీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు సమక్షంలో బీజేపీ కండువాలు కప్పుకున్నారు. ఎల్లూగ్‌రంగంపేట గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ బోనాల కొమురయ్య, వార్డు సభ్యుడు బెజ్జంకి కొమ్మాలు ఆధ్వర్యంలో 40 మంది గౌడ కులస్తులు బీజేపీలో చేరారన్నారు. మొండ్రాయి నుంచి మాజీ ఎంపీటీసీ కంటె మంజుల భర్త కుమారస్వామి, 5వ వార్డు సభ్యుడు లెంకలపల్లి స్వామి, సారంగం, ఇండ్ల సుధాకర్, కలకొండ సుమన్ తదితరులు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి సమక్షంలో బీజేపీలో చేరారు.